


# విముక్తి

ఒబ్బుకుల సీతారామ్‌బాబు

ఓ ఎలిమెంటరీ స్కూలు అది—

ఇంటర్వెల్ మోగింది.

పిల్లలంతా తమ తమ పుస్తకాలు వదిలేసి బయటకు వెళ్ళారు విరామం కోసం.

ఆ క్లాస్ రూం కూడా ఖాళీఅయింది. అప్పటివరకు పాఠం చెప్పిన పుస్తకం క్రింద పడేశారు శివయ్య మాస్టారు. చుట్టూ చూశారు అప్పటివరకు బయట, కన్పిస్తూ ఉన్న రాణి పిల్లల మధ్యలో మరి కన్పించకుండా పోయింది. రకరకాల చిరుతిళ్ళను అమ్మే బేళ చుట్టూ మూగి ఉన్నారు పిల్లలు.

శివయ్య మాస్టారి ఇంటి ఎదురుగా ఉన్న పెద్ద మేడలో ఉండే రంజనరావుగారి అమ్మాయి రాణి. మాస్టారు పని చేసే స్కూలు కనుక ఆ అమ్మాయిని అక్కడే చేర్పించారు. రాణి అంత వయస్సు గల కూతురే శివయ్య మాస్టారుకి ఉంది. ఆ అమ్మాయి కూడా ఆ క్లాసే. వాళ్ళ ఇద్దరి వయస్సులూ ఒకటే అయినప్పటికీ పెంపకాలలో మాత్రం తేడా. ఆ తేడాకు కారణం ఆయన అంతరాత్మకు తెలుసు. అంతస్తుల వల్ల వచ్చిన భేదం అది. తన కూతురుకు రాణికి లాగా మంచి గుడ్డలు లేవు. వాళ్ళ అంత గారాబంగా తన కూతురును పెంచలేడు. కానీ మనస్సులో మాత్రం ఉంటుంది కోరిక. అయితే, ఓ సామాన్యమైన బడిపంతులికి అదెలా సాధ్యం ?

నాలుగు రోజుల క్రితం రాణి పుట్టిన రోజు జరిగింది. ఆ పండుగను వాళ్ళు ఎంతో వైభవంగా జరుపుకున్నారు. అసలు ప్రతిసారీ అలానే జరుపుకుంటారు. ఆ రోజునే రాణి మెడలో ఓ గొలుసు వేశారు రంజనరావుగారు. పుట్టిన రోజు బహుమతిగా. ఆ గొలుసు వేసుకునే బడికి వచ్చింది రాణి. గొప్పగా చూశారు అంతా. తన కూతురూ అదే క్లాసు అయినప్పటికీ, మాస్టారుగారి అమ్మాయి కంటే గొప్పింటి పిల్ల రాణికే స్వతహాగా గుర్తింపు ఎక్కువ. ఆరోజు మరీ. పిల్లలంతా ఏదో ఆశ్చర్యంగా, గొప్పగా — ఇంకా మరెన్నో భావాలతో చూశారు రాణిని. వారిలో తన కూతురూ ఉంది. దాని చూపు అంతా రాణి గొలుసు పైనే. ఎందుకనో బాధ కలిగింది. ఒక్క గదమాయింపుతో ఆ పరిస్థితిని పటాపంచలు చేసేశాడు. ఆరోజు నుంచీ రోజూ గొలుసు వేసుకు వస్తూనే ఉంది రాణి బడికి. ఇంకా మోజు తీరలేదు కాబోలు లేకపోతే, తోటి పిల్లల చూపును పూర్తిగా ఆకట్టుకొనలేదనో మరి.

నిట్టూర్చారు శివయ్య మాస్టారు.

బంగారు గొలుసు పిల్ల మెడలో వేసి పంపటం మంచిది కాదని తెలుసు వాళ్ళకు. తనూ చెప్పాడు తన బాధ్యతగా. 'పోనీండి పసిపిల్ల మోజు పడుతుంది. అయినా మీరు ఉంటారుగా. కాస్త గమనించి ఉండండి' అన్నారు రంజనరావుగారు.

ఇంకా బెల్ మోగలేదు. పిల్లలు లోపలికి రాలేదు. ఇంతలో శివయ్య మాస్టారి చూపు ఒకచోట— నేలమీద— పుస్తకాల మధ్య పడి నిలిచిపోయింది. అది రాణి కూర్చునే చోటు. తన కుర్చీకి దగ్గరలోనే. పుస్తకాల నడుమ, నేలమీద, బంగారు గొలుసు !!!

అది రాణి గొలుసు. ఎలా పడిపోయింది? కొక్కెం జారిందేమో— కుర్చీలో నుండి వంగి దాన్ని చేతిలోకి తీసుకున్నారు. కొత్త గొలుసు. ఇంకా మెరుపు తగ్గలేదు అందంగా, ముచ్చటగా ఉంది. తన భార్యకు కూడా లేదు అలాంటి గొలుసు. అసలు ఇలాంటి గొలుసు లేదు మీనాక్షికి

ఆ గొలుసును గుప్పిట్లో పట్టుకుంటే వెన్నులోనుండి సన్నని జలదరింపు బయలుదేరింది శివయ్య మాస్టారిలో. బాగా ఖరీదే ఉంటుంది. తన జీవితంలో ఇంత వరకు చేయించలేదు— భార్యకి, పిల్లలకీ. ఇంక చేయించలేడు.

బయటకు చూశారు.

పిల్లలు గోలగా అరుస్తూ, మాట్లాడుతూ, నవ్వుతూ, తింటూ — తిరుగుతున్నారు. ఎవరూ ఇటుకేసి చూడటంలేదు. రాణి కన్పించలేదు బంగారు గొలుసు దగ్గరుంచుకొని కూడా అంత నిర్లక్ష్యమా ? బయట ఎక్కడయినా. జారి పడితే ఏమయ్యేది? అప్పుడు. ఏమవుతుంది ? ఇప్పుడు మాత్రం ఏమయింది. అంతే అలాగ ఎందుకు కాకూడదు? ఏదో ఆలోచన మెరిసింది అంతరంగంలో.

నైతిక విలువలు వెన్నుమీద హెచ్చరికగా ఒక్కసారి చరిచాయి. లాభం లేక పోయింది.

చివరకు స్వార్థం జయించింది

ఆ గొలుసు నెమ్మదిగా శివయ్యమాస్టారి







# విముక్తి

లాల్చీ జేబులోకి జారింది చుట్టూ చూశారు మళ్లీ.

'అహ . ఎవరూ చూడటం లేదు.'

'అమ్మయ్య !'

ఆలోచన మొదలైంది: చేసిన పనిని సమర్థించు కొనేందుకా? అవును అందుకే మరి- 'డబ్బు ఉన్నవాళ్ళు అంతా ఇలాగే ఉంటారు. తమస్థాయి ఎక్కువదని అనుక్షణం ఎదుటి వారికి గుర్తుకు తేవాలని తాపత్రయ పడతారు. ఎందుకంత ఆరాటం వాళ్ళకి? అంతే కావాలి లేకపోతే అంత అహంకారమా ? తన కూతురు, ఆ గొలుసు రాణి మెడలో ఉండగా ఎంత ఆశగా చూసింది? మిగిలిన పిల్లలూ అంతేగా. ఈ వయస్సులోనుంచే వాళలో ఈర్ష్య, అసూయ పరోక్షంగా రేపటం కాదూ, వీళ్ళు చేసే పనులు! ఆయన ఆలోచనలు అలా కొనసాగుతూనే ఉన్నాయి. శివయ్య మాస్టారిలోని 'మరోమనిషి' ఆయన ఆలోచనా ప్రవాహాన్ని నిలబెట్టి సూటిగా ప్రశ్నిస్తున్నాడు. —'ఏమిటి శివయ్యా, అలా ఆలోచిస్తున్నావేమిటి ? ఇంతకు క్రితం నిమిషం దాకా నీ మనస్సులో ఇలాంటి భావాల్లు లేవు. మరి ఎందుకిప్పుడు ఇలా ఆలోచిస్తూ, ఇంతగా సమర్థించుకో జూస్తున్నావు ? తప్పు చేయుటం వల్లనా ? దానివల్ల కల్గిన భయాన్ని దూరంగా తరమాలనా ?' అందుకాయన సమాధానం చెప్పకోలేక పోయారు వెంటనే. తర్వాత గొణుక్కున్నారు నెమ్మదిగా —"తప్పుచేశానా ?...తప్పా ఇది ..., ఉహూం. కాదు... తప్పిది ... లేకపోతే వాళ్ళ ... ఇలా" సమర్థన పూర్తిగా అయిపోలేదు.

బెల్ మ్రోగింది.

పిల్లలు అంతా లోపలికి వచ్చేశారు.

రాణి కూడా వచ్చింది.

అప్పటికి చూసుకున్నది ఆ పిల్ల మెడలో గొలుసు లేకపోవటం.

"మాస్టారూ...మాస్టారూ. నా గొలుసు కనపడటంలేదు. పోయింది" అన్నది ఏడుపు ముఖం పెట్టి.

పిల్లలు అంతా గొల్లుపి రాణిని చూశారు తర్వాత మాస్టారు వైపు చూశారు శివయ్యగారికి వెంటనే ఏమని, చెప్పాలో అర్థంకాలేదు. అవును మరి. ఆయన

మునుపటి శివయ్య కాదు. అంతరంగంలో తుఫాను చెలరేగి అల్లకల్లోలం చేస్తుంది.

చాలా ప్రయత్నం మీద, కొద్ది సేపటి తర్వాత అనగలిగారు.

“ఏమిటీ? నీ గొలుసు పోయిందా? ఎక్కడ? బయట తిరిగి వస్తున్నావుగా. చూసుకోలేదా...”

“ఊహూఁ”

అప్పటికి ఆ అమ్మాయి ఏడవటం మొదలు పెట్టింది.

లేచారు మాస్టారు కుర్చీలో నుండి. రాణి చేయి పట్టుకున్నారు. బయటకు తీసుకొచ్చి ఆ ప్రదేశము అంతా వెదక సాగారు. పిల్లలు అంతా క్లాసు గుమ్మంలో నిలబడి వింతగా చూస్తున్నారు. శివయ్యగారు అడుగుతునే ఉన్నారు – ‘ఎక్కడ తిరిగావు? ... ఇక్కడ నిలబడ్డావా?’ అంటూ. ఆ తతంగాన్ని హెడ్మాస్టరుగారు కూడా గమనించారు లోపల నుండి. ఆయనా బయటకు వచ్చారు ‘ఏం జరిగింది’ అంటూ.

“ఈ అమ్మాయి మెడలో ఉన్న బంగారు గొలుసు జారిపోయింది.” చెప్పారు శివయ్య మేస్టారు.

ఆ మాటలు చెబుతుంటే గొంతులో ఏదో అడ్డం పడ్డట్టుగా తోస్తుంది. ‘నువ్వు చాలా పెద్ద నటుడివి శివయ్యా!’ అంటూ లోపలి మరో మనిషి హెచ్చరిస్తున్నట్టుగా అనిపించింది.

అంతా కలిసి వెదికారు. గొలుసు కనబడ లేదు. రాణి ఏడుస్తూనే ఉంది. హెడ్మాస్టరుగారు విసుక్కుంటూ ఇలా అన్నారు:

“ఈ పిల్లలకు బంగారు నగలు పెట్టి పంపవద్దని మొత్తుకుంటూనే ఉంటాము. అయినా వినరు వాళ్ళు. ఇంకా ఎక్కడ అది ఉంటుంది? ఏ దారినపోయే దానయ్యో తీసుకునే ఉంటాడు. అసలు ఈ తల్లిదండ్రులు బొత్తిగా అర్థం లేకుండా ప్రవర్తిస్తున్నారు.” తల ఊపారు శివయ్య మాస్టారు.

“అవును. నేను అప్పటికీ చెప్పాను వాళ్ళ నాన్నకి, గొలుసు అమ్మాయికి బడిలోకి వచ్చేటప్పుడు వెయ్యవద్దండీ అని. వింటేనా???...” ఇంక మాటలు పెగల లేదు శివయ్యగారికి.

ఓ పిల్లాడిని తోడు ఇచ్చి పంపేశారు రాణిని- వాళ్ళ పెద్ద వాళ్ళకు చెప్పమని.

# విముక్తి

‘క్లాసులో పిల్లలని అడగండి ఎవరికయినా కనిపించిందేమో. నేనూ కనుక్కుంటాను’ అన్నారు హెడ్మాస్టారుగారు. తలూపారు శివయ్య మాస్టారు. తర్వాత క్లాసులోకి వచ్చేశారు. పిల్లలు ఇంకా దాని గురించే మాట్లాడుకుంటూ ఉన్నారు.

“ష్... అరవకండి. రాణి గొలుసు మీకు ఎవరికయినా కన్పించిందా రోడ్డుమీద?”

“లేదండీ” అరిచారు పిల్లలు.

“దొరికితే ఇచ్చేయండి. ఇతరుల వస్తువులు దాచుకోవటం చాలా తప్పు...”

సన్నగా వచ్చాయి మాటలు. మాటలో నుండి వస్తున్నట్టున్నాయేకానీ గాంభీర్యత లేదు. రోడ్డుమీద ఆ గొలుసును ఎవరూ చూడలేదని ఆయనకు తెలుసు. అదే విధంగా అన్ని క్లాసుల పిల్లలనూ అడిగారు టీచర్లు. గొలుసు జాడలేదు.

పిల్లవాళ్ళకి పాఠం చెప్పలేక పోయారు శివయ్య మాస్టారు. జేబులో చేసిన పాపం తాలూకు చిహ్నం భారంగా ఉన్నట్టు అనిపించింది. గుండె వేగంగా కొట్టుకుంటోంది. తనలో వచ్చిన తేడా ఆ పసివాళ్ళకు కూడా తెల్సిపోతుందని భయం. ఏదో వ్రాతపని ఇచ్చేశారు చేయమని.

చివరకు మళ్ళీ బెల్ మోగింది.

‘హో’ మంటూ బయల్దేరారు పిల్లలు ఇళ్ళకు.

జేబులో చేయిపెట్టి తడిమి చూసుకున్నారు శివయ్య మాస్టారు ఓ సారి. చల్లగా తగిలింది గొలుసు.

ఇంటికి వచ్చేసరికి మీనాక్షి ఎదురయింది వాకిట్లో.

“రాణి గొలుసు పోయిందంటగా బడిలో?” అన్నది.

“బడిలో కాదు. బడిబయట... రోడ్డు మీద”


నొక్కి చెప్పారు శివయ్యగారు భార్య ముఖంలోకి చూడకుండా. కాదు. చూడలేక. వింతగా చూసిందామె ఆయన సమాధానానికి.

పుస్తకాలు లోపలపడేసి రాణి వాళ్ళ ఇంటికి వెళ్ళారు. జరిగింది చెప్పటం – గొలుసు పోయిన విషయం– తన ధర్మం. తన మీద భరోసాతోనే స్కూలుకి పంపారు. తనమీద అనుమానం రాకూడదు. రాణి వాళ్ళ అమ్మ ఎదురయింది హాలులో. ముఖం దిగులుగా ఉంది.

“రాణి చెప్పింది. గొలుసు పోయిందంటగా”

గొంతు సవరించుకున్నారు శివయ్యగారు.

“ఇంట్రవెల్ కొట్టారు. పిల్లలు అంతా బయటకు వెళ్ళారు. వారితోపాటే రాణి కూడా వెళ్ళింది. మళ్ళీ బెల్ కొట్టి లోపలకు వచ్చేసరికి గొలుసు లేదు. జారిపోయిందేమో ఎక్కడ అయినా! తర్వాత వెతికాము. కనబడలేదు. నేను ముందే మీకు చెప్పానుకదా – అలా పిల్లలకు –బంగారు



# మురికి నీటితో పాలిథిలిన్ తయారీ

ప్రపంచ వ్యాప్తంగా అదనపు నీటి వనరుల కోసం నిపుణులు అన్వేషణ సాగిస్తున్నారు. మురికి నీటిని మంచి నీరుగా మార్చి వాడుకొనటం ఇందుకొక మార్గమని సూచిస్తున్నారు.

బొంబాయి పరిసరాలలోని ట్రాంబేలో యూనియన్ కార్బయిడ్ కంపెనీ శుద్ధ పాలిథిలిన్ గ్రన్యూల్స్ తయారు చేయటానికి మురికి కాలువలలోని నీటిని వినియోగించు కొంటున్నది. కొన్నాళ్ళ క్రితం యూనియన్ కార్బయిడ్ నీటి యెద్దడికి గురి అయింది. సముద్ర జలం ఇందుకు పనికిరాదు. సాగర జలాన్ని వాడినట్లయితే యంత్ర పరికరాలను ఉప్పుతినేసే ప్రమాదం ఉన్నది. ఉప్పునీటిని శుద్ధి కోసం యంత్రాలను విదేశాల నుంచి తెప్పించుకోవలసి ఉంటుంది.

డ్రయినేజీ కాల్వలలో ప్రవహించే అపారమైన మురుగు నీరు యూనియన్ కార్బయిడ్‌కి ఒక వరప్రసాదంగా లభించింది. బొంబాయి నగరం నుంచి వచ్చే ఈ మురుగు నీటిలో 98 శాతాన్ని యూనియన్ కార్బయిడ్ ఉపయోగించు కొనగలుగుతుందని పరిశీలనలవల్ల తేలింది. ఇందుకు అయ్యే ఖర్చు కూడా తక్కువే.

యూనియన్ కార్బయిడ్ బొంబాయి మురుగు నీటి నుంచి రోజూ 50 లక్షల లీటర్ల మంచి నీటిని తయారు చేసుకోగలుగుతున్నది. ఇండియాలో తొలిసారిగా మురుగు నీటిని శుద్ధి చేసే పథకాన్ని చేపట్టింది. ఈ నీరు త్రాగటానికి పనికి రాక పోవచ్చుగాని, శుద్ధమైన పాలిథిలిన్ గ్రన్యూల్సు తయారు చేయటానికి బాగా పనికి వస్తున్నది.

# విముక్తి

పగ్గాలు వేసి పంపవద్దని. జాగ్రత్త అసలు తెలీదు వాళ్ళకి..."

తర్వాత కొద్దిసేపు ఉండి వచ్చేశారు ఇంటికి.

* * *

రాత్రి చాలాసేపు అయింది.

వంట ఇల్లు కడుగుతుంది మీనాక్షి. నులక మంచంమీద పడుకున్నారు శివయ్య మాస్టారు. మనస్సు అంతా ఏదోగా ఉంది అసలు ఉదయం నుండీ. ఆ గొలుసు తాను జేబులో వేసుకొన్న దగ్గరనుండీ అలాగే ఉంది.

మధ్యాన్నం తను ఇంటికి వచ్చాడు. ఆ గొలుసు ఎక్కడ దాచాలో తనకు అర్థం కాలేదు. దాని గురించే ఆలోచిస్తూ ఉంటే, మనస్సు కలుక్కుమంది. తనకంటూ ఇంత వరకూ ఇంట్లో ఏ రహస్యమూ లేదు; కానీ ఇప్పుడా పరిస్థితి ఎదురయింది. దొంగిలా, తన ఇంట్లోనే తాను భయపడుతుంటే మనస్సుకు ఏదో చిన్నతనం అనిపించింది. అందుకు కారణం మీనాక్షి ఈ విజాన్ని ఒక్కసారిగా చెబితే భరించలేదు ఆమె. నెమ్మదిగా పరిస్థితి సర్దుమణిగాక చెప్పాలి. తన పుస్తకాల పెట్టెలో పెట్టాలని -నిశ్చయించుకున్నాడు. గొలుసును కాగితంలో పొట్లంకట్టి అందులో పడేశాడు. అప్పుడే-

తను ఆ పెట్టె దగ్గర ఉండగానే వచ్చింది మీనాక్షి అక్కడికి. 'ఏం కావాలండీ పెట్టెలో?' అన్నది. అవును. తను ఎక్కువగా ఆ పెట్టె ముట్టుకోడు. ఎప్పుడయినా ఏదయినా కావల్సివస్తే, చెప్పి, మీనాక్షినే తెచ్చి ఇవ్వమంటాడు. మరి, అలాంటిది, తనకు తాను స్వయంగా తీస్తే అడగటంలో అర్థం ఉంది. 'ఏం లేదు' అంటూ తను గభాల్న పెట్టె మూసి ఇవతలకు వచ్చాడు. అదోలా చూసింది మీనాక్షి. తను కంగారు పడ్డాడా ఆ సమయంలో? ఏమో. మరి ఎందుకు అట్లా చూసింది మీనాక్షి?

అయినా తనేం తప్పు చేశాడని? అదే, రోడ్డుమీద జారిపోతే ఎవడయినా తీసుకోకుండా ఉంటాడా? తప్పకుండా తీసుకునే వాడు. అయినా, తనొక్కడేనా తప్పు చేసింది లోకంలో. లక్షలమంది. తనెందుకు భయపడాలి? అసలూ, తప్పేమిటి, ఒప్పేమిటి. ప్రతి విషయాన్నీ ఎవరూ అలా విభజించి చూపలేరు. ఆరు నెలలుగా తనకి జీతాలు సరిగ్గా అందటం లేదు. దానికి ఎవరిని తప్పు పట్టాలి? మునిసిపల్ ఆఫీసులో క్లర్కు పబ్లిక్‌గా లంచం తీసుకుంటాడు జీతం రోజున; అతను భయపడజేం? అవును. అంతే. తను ఏమీ తప్పు చేయలేదు. ఆ కాస్సేపు తాను గురువునని మర్చిపోయాడు. అంతేగా జరిగింది.

ఆయన ఆలోచన అలా సాగుతూనే ఉంది.

ఇంతలో మీనాక్షి వచ్చింది – తడిచేతులు కొంగుకు తుడుచుకుంటూ. "మీరు ఇంకా పడుకోలేదూ ?"

"అహాఁ..."

"నిద్ర రావటంలా ?"

ఉలిక్కి పడి చూశారు శివయ్య మాస్టారు మీనాక్షిని.

ఏమిటి ఇప్పుడు అన్నది? ఏ ఉద్దేశ్యంతో అన్నదా మాటలు?... లేదు... ఏంలేదు. మామూలుగానే ఉన్నాయి ఆమె కళ్ళు. అంతే జరిగింది. ఉత్తినే అంది. మామూలుగానే అడిగింది.

"వస్తుంది. పడుకుంటున్నా."

కళ్ళు మూసుకున్నారు శివయ్యగారు.

అర్థం కానట్టుగా చూసింది మీనాక్షి.

* * *

రిజిష్టరులో సంతకం చేశారు శివయ్య గారు.

తర్వాత తలెత్తి చూస్తే- హెడ్ మాస్టారు గారు, ఆయననే తదేకంగా చూస్తూ కన్పించారు. గాభరా పడ్డారు.

అదేమిటి? ఆయన ఎందుకలా చూస్తున్నారు? తెలిసిందా ఆయనకి తనే ఆగొలుసు తీసుకున్నాడని? అదే జరిగితే... అమ్మో!... ఇక ఏమన్నా వుందా ? ఎంత చిన్నతనం తనకి!... లేదు... అలా జరిగి వుండదు. మరెందుకు అలా చూస్తున్నారు? అసలు అయినా తనే ఆ గొలుసు తీసుకున్నాడని ఆయనకు ఎలా తెలుస్తుంది? ఎవరూ చూడలేదు అప్పుడు. అవును. తెలిసి వుండదు. మరెందుకో చూస్తున్నారు అట్లా. అవును అంతే.

"ఏమిటి చూస్తున్నారు ?"— ముఖంపైకి బలవంతగా నవ్వుని లాక్కుంటూ తూచి, తూచి అడిగారు.

నవ్వారు హెడ్‌మాస్టర్‌గారు.

"ఏంలేదు. మిమ్మల్ని చూస్తుంటే నా చిన్నప్పటి స్నేహితుని మాటలు జ్ఞాపకం వస్తున్నాయి. ఎవరికయినాసరే తిలిసె టస్కూలు టీచర్లు అసలయిన గురువులు రా అనేవాడు. ఎందుకని అడిగితే, ఆ వయస్సులో మంచి టీచరు చేతిలో పిల్లలు మంచి

మనస్సును మలుచుకోగలుగుతారు అనేవాడు. స్కూలు మొత్తం మీద పిల్లలకి మీరు అంటే ప్రత్యేకమయిన అభిమానం ఉంది. అదే మీలోని ప్రత్యేకత. పిల్లల మనస్సును బాగా ఆకట్టుకోగలిగారు మీరు."

తల దించుకున్నారు శివయ్య మాస్టారు.

"నేను చెబుతున్నది నిజమే. ఉదాహరణకు నా విషయం చూడండి. నేను అంటే భయంతప్ప అభిమానం తక్కువ వాళ్ళకి. అందుకనే మీరంటే అప్పుడప్పుడు కొంచెంగా అసూయ పడుతుంటాను." నవ్వుతూనే అన్నారు హెడ్‌మాస్టారు.

సిగ్గుతో తల మరింత ముందుకు వాలిగిపోయింది.

ఎందుకనో తనకి ఆ ప్రశంశలు ఆనందాన్ని ఇవ్వలేకపోతున్నాయి. తనని ఎగతాళి పట్టిస్తున్నట్లు భుజాలు తడుముకోవలసి వస్తుంది. అది నిజంగానే అంటున్నారని తెలుసు. కానీ, ఎందుకనో — ఆ ప్రశంశలకు తాను అర్హుడు కాడని పిస్తుంది. ఎందుకట్నా? తనలో అపరాధ భావన బలంగా పేరుకు పోయిందా ఈ ఒక్క రోజులోనే?

చివరగా అడిగారు—

"గొలుసు పోయిన సంగతి ఏమయింది?"

"దొరకలేదుగా. ఇంట్లో అరుస్తారని ఆ అమ్మాయికి భయంతో జ్వరం వచ్చింది. ఈపూట బడికి రాలేదు" గబగబా చెప్పేశారు శివయ్య మాస్టారు.

"పాపం! పసిపిల్ల. కొట్టుతారని అనుకుని ఉంటుంది. అసలు ఈ తల్లిదండ్రులంతా ఇంతే. ముందేమో గారాబం చేసి నెత్తికెక్కించుకుంటారు. తీరా తర్వాత ఏదయినా జరిగితే పిల్లల్ని తెగ భయపెడతారు...ప్చ్!" పెదవి విరిచారు ఆయన.

"అవును" అంటూ క్లాసులోకి వచ్చేశారు శివయ్య మాస్టారు

క్లాసులో పాఠం చెబుతుంటే తన గొంతు తనకే ఎబ్బెట్టుగా ఉన్నట్టు అనిపించింది. మాటలు ఏవో అపస్వరాలలా తోచాయి. ఎందుకట్నా? తను పిల్లవాళ్ళకి పాఠాలు బోధిస్తున్నాడు. తన గురించి వాళ్ళు అంతా ఏమనుకుంటూ ఉంటారు? మాస్టారు ఎంతో గొప్పవాడని, ఆయనకు అన్నీ తెలుసనని, తామంతా ఆయన దగ్గర నేర్చుకోవలసింది చాలా ఉందనీ... ఇట్లా అనుకుంటూ ఉండరూ? అలాంటివాడు ఓ దొంగ అని వాళ్ళకి తెలిస్తే? తాను అసలు ఈ స్థానానికి తగునో... ఛీ... ఎందుకింత దుర్బలమయిపోతుంది మనస్సు? అసలు ఇప్పుడు ఏం జరిగిందని? గొలుసు ఎక్కడో పోయింది. వెదికారు అంతా. కానీ కనపడలేదు. అంతా సద్దుమణిగింది కూడా. ఇంకా ఎందుకు అంత బెదురు తనలో? బెదురా అది?... కాదు... మరి?... అది... అది... ఏమో... సమాధానం తోచటం లేదు

కాసు అంతా అలాగే గడిపారు శివయ్య మాస్టారు అన్యమనస్కంగా, అస్తవ్యస్తమయిన ఆలోచనలతో. ఇంతలో రాముడు లేచి నిలబడ్డాడు.

"మాస్టారూ... హెడ్‌మాస్టారి గదిలో గోడకి 'సత్యం వద' రాసి ఉంది. అంటే ఏమిటండీ?" అడిగాడు.

రాముడు స్వతహాగా చురుకయినవాడు. వాడిలో ఆసక్తి అనేది ఎక్కువ. అది ఎన్నో సార్లు వాడిని మాస్టారుగారి దగ్గర మెప్పుదలకు గురిచేసింది. కానీ... ఈ సమయంలో మాత్రం అయిష్టతను రేపింది శివయ్య మాస్టారుగారిలో. 'వీడికెందుకు అవన్నీ?' అనుకున్నారు. ఆ మాట తాను అనకూడదు. అంటే తనలోని మార్పు తెల్సిపోతుంది వాళ్ళకి. ఆశ్చర్యపోతారు. ఆలోచిస్తారు. అదంతా ఎందుకు జరగాలి?

బలవంతంగా నవ్వారు.

"నిజం పలుకు అని. అంటే, పరోక్షంగా, ఎక్కడా అబద్ధాలు ఆడవద్దని కూడా అర్థం."

అంతటితో ఆపేశారు— ఇంక ఏమీ చెప్పలేదు. 'సత్యం' అన్న పదాన్ని గురించి విపులంగా చెప్పగలిగే ధైర్యాన్ని ఆయన కోల్పోయారు. ఆయనను పీడిస్తున్న అపరాధభావన నైతికమైన అర్హతనీ, నిర్భీతిని తినేసింది. అదే ఇదివరలో అయితే— దాని గురించి ఎన్నో విషయాలు కుతూహలాన్ని కల్గించేలా చెప్పేవారు. అసలు రాముడు ఊహించినది కూడా దాన్నే. కానీ సమాధాన స్వరూపం మారింది. ఎందుకలా జరిగిందో అర్థం కాలేదు వాడికి— వారికి. వారి ఆలోచనలు ఒక రూపానికి రాలేదు ఇంకా.

ఇంతలోనే, త్రుటిపాటుని అణాచుకుంటూ అరిచేశారు ఆయన— "లెక్కలు చెయ్యండి అందరూ."

* * *


మూడు రోజులు గడిచిపోయాయి.

కానీ-

ఆయనలో సంచలనం మాత్రం తగ్గలేదు.

రోజుకు రెండు, మూడుసార్లు పెట్టె తెరిచి గొలుసును చూస్తున్నారు. దాన్ని ఇప్పుడు ఏంచెయ్యాలి అన్నది ఆలోచన.

అమ్మాలంటే అనుమానిస్తారేమో. తన వాలకం ఓ ఖరీదయిన బంగారు గొలుసును కలిగి ఉండేంతగా సాక్ష్యం ఇవ్వలేదు వారి



చర్మ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై యావనకాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా రండి

డా॥ దేవర, షాక్ 551, మార్కెడి గుడి వద్ద, తెనాలి.

బ్రాంచి : 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాసు-17.

75 సం.గా అఖండ ఖ్యాతిగాంచిన

నారసింహలేహ్యం

రిజిష్టర్డు ట్రేడ్ మార్కు

అన్ని వయస్సుల ( ముఖ్యముగా పురుషుల ) బలహీనతలను పోగొట్టి రక్త వృద్ధిని, పుష్టిని కలిగించు వాజీకరము.

1 డబ్బా రు. 8—25 పోస్టేజి ప్రత్యేకము.

పి. కె. ఏ. అండ్ కో.,

పెందెప 523273 [ ప్రకాశం జిల్లా ]

క్యాటలాగు ఉచితము. కోరినవారికి ఏజన్సీలు ఇవ్వబడును.




# విముక్తి

కన్నారు. అయినా ఏనాడూ విస్తారం చేసుకున్నారు. అది కూతురుకి పెద్ద తిరగటానికి వీలులేదు. మాస్టారికెందుకే తప్పదు. అంతగా వినరయినా ప్రశ్నిస్తే తన భార్యది, పెళ్ళినాటిది, అని చెప్పొచ్చు. కాని ఆ కాలంనాటిది కాదని గుర్తుపడితే, ఎలా ? తోకపోతే... ఇంక అది బాగుంటుంది. తన కూతురికి స్నేహితురాలుగా పుట్టిన రోజు బహుమతిగా పంపించాడనవచ్చు. అంతే. అదే బాగుంటుంది. దీని ఎంతోలయిన స్నేహితులు తనకు ఉన్నారేమో ఎవరికి తెలుసు ?

గొలుసు జేబులో వేసుకుని బజారు బయలుదేరారు శివయ్యమాస్టారు. ఆ గొలుసు కొన్న నగలు షాపు అటు వెళ్ళటానికి కూడా. దగ్గిరగా పూర్తిగా రాలేదు. ఇంతలో రోడ్డుమీద ఏదో గొడవ జరిగింది.

జనం గుంపులుగా మూగుతున్నారు.

తనూ వెళ్ళారు దగ్గరికి.

ఓ కుర్రాడిని జనమంతా కలిసి చావ కొడుతున్నారు. ఒంటిమీద దెబ్బలకు పోటు వచ్చాడు వాడు నేలమీదపడి. జాలేసింది అతని పరిస్థితికి శివయ్యగారికి.

"ఏం జరిగింది అసలు ?"

అడిగారు ఎవరినో. అతను చెప్పాడు వెంటనే.

"దొంగతనం. స్త్రీ మెడలోని నగలు గుంజుకుని తీసి ఎత్తుకుపోతున్నాడు."

చెళ్ళుమన్నట్లు తగిలింది శివయ్యమాస్టారికి. 'దొంగతనం! ఎంత నీచంగా ఉందా మాట !' ఇంకో గొంతు వినిపించింది వినరి గొంతో —

"రోజులు మారిపోతున్నాయండీ. ఈ దొంగవెధవల్ని గుర్తుపట్టడం కూడా కష్టంగా ఉంది"

ముఖాన నెత్తురుచుక్కలేదు శివయ్యగారికి. తనని ఉద్దేశించే ఆ మాటలు అన్నట్టుగా అనుభూతి పొందింది మనస్సు.

వెనక్కి తిరిగి వడివడిగా అడుగులేస్తూ ఇంటిదారి పట్టారు.

* * *

ఉదయం నుండి మీనాక్షి ముభావంగా ఉంటుంది.

ఎందుకో అర్థం కాలేదు శివయ్యమాస్టారికి. మీనాక్షి అలా ఉంటే ఆయన అంతరంగంలో ఏందుకో బాధ కలిగింది. సాయంత్రం దాకా ఎదురు చూశారు కారణం తెలుస్తుందేమోనని. ఉహూ. లాభం లేకపోయింది.

చీకటి పడింది.

పిల్లలు భోజనాలు చేసి నిద్రపోయారు. పని ముగించుకుని మీనాక్షి కూడా పడుకోబోతుంది పిల్లల మధ్య

శివయ్యమాస్టారు పిలిచారు "మీనాక్షీ!"

మౌనంగా వచ్చి నిలబడింది

"ఏమిటి ఉదయం నుండీ అలా ఉన్నావు ?"

మాట్లాడలేదు మీనాక్షి.

"నాకు చెప్పకూడదా ?"

ఈసారి వెంటనే సమాధానం వచ్చింది.

"మీరు అన్నీ నాకు చెప్పే చేస్తున్నారా? లేక చేసి అయినా చెబుతున్నారా ?"

ఆ మాటల్లో శ్లేష సూటిగా వచ్చి ఆయన హృదయాన్ని తాకింది. ముఖం పాలిపోయింది. ఇన్నేళ్ల తర్వాత మొదటిసారిగ భార్యముందు తల ఎత్తుకోలేని చిన్నతనం అనిపించింది. మాట్లాడలేదు ఆయన చాలా సేపటివరకు.

ఆయన ప్రక్కన కూర్చుంది మీనాక్షి. నెమ్మదిగా అడిగింది.

"దేనికండీ మాట్లాడరు ?"

"ఏం మాట్లాడమంటావు ?"

"ఆ గొలుసు మీరే తీశారా ?" ఎంతో బాధ ధ్వనించింది ఆ మాటల్లో.

కరిగిపోయారు శివయ్య మాస్టారు. మీనాక్షి మాటల్లో ఎందుకు అంత బాధ ఉందో తెలుసు. తన భర్త ఒక 'దొంగ' అని తెలిస్తే బాధగా ఉండదా మరి ?

గొణుక్కుంటున్నట్టుగా అన్నారాయన.

"తప్పు చేశాను మీనాక్షీ ... తప్పు చేశాను."

కొంచెంసేపు మాట్లాడలేదు ఆమె. చివరకు అన్నది.

"మిమ్మల్ని చూసి నేను ఎంతగానో గర్వ పడుతూ ఉండేదాన్ని. ఎందుకండీ అలాంటి పని చేశారు ? వెన్నలాంటి మనస్సుని అంత కల్మషంగా ఎందుకు మార్చుకున్నారు ? పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పే గురువు మీరు. మీరే అలాంటి పనులు చేయవచ్చా ?

...అసలు మీరేకాదు... ఎవరయినా ఎందుకు చేయాలి? రాత్రి చూశాను మీ పెట్టెలో ఆ గొలుసును. ఈ నాలుగు రోజుల నుండీ మీ ప్రవర్తనకు కారణం తెలిసింది. చూడండి, ఈ నాలుగు రోజులలో మానసికంగా మీరు ఎంతగా కుంగిపోయారో. ఎంతగా భయపడి పోయారో"

మాట్లాడలేకపోయ్యారు శివయ్యగారు. తలవంచుకున్నారు. అది గమనించి ఇంకా ఇలా అంది మీనాక్షి:

"పిల్లలకు మీ నోటివెంట ఎన్నివందల సార్లు చెప్పి ఉంటారో — 'సత్యం చెప్పాలని', వినటానికి అది చాలా చిన్న వాక్యమండీ. కానీ అది ఆచరించటానికి ఎంతో ధైర్యం, ఆత్మ నిగ్రహం కావాలి. మీరీ నాలుగు రోజుల్లోనే ఎందుకు అంతగా అధైర్యపడిపోయారు ఏ తప్పు చేయటవల్ల. అంటే మీరు ఏ తప్పు చెయ్యకుండా ఉంటేమీలో ఆ ధైర్యం, నిర్భయత తగ్గేవి కాదన్నమాట. అంటే మీరు ఎప్పుడయితే తప్పు చెయ్యరో అప్పుడు మీరు ఎవరికీ భయపడాల్సిన అవసరం ఉండదు. అదుగో ... అప్పుడే మీకు తెలిసిన సత్యాన్ని, నిజాన్ని ధైర్యంగా వెల్లడిచేయగలుగుతారు. అప్పుడే, మీ మాటల్లో, చేతల్లో, సర్వత్రా సత్యమే కనబడుతుంది...మీకు చెప్పగలదాన్ని కాదు నేను. కానీ మన అబ్బాయి కృష్ణ ఎలాగో మీరు నాకు అంతే. వాడు తప్పు దోవలో పోతుంటే, మంచి మార్గాన పెట్టవలసిన

# విముక్తి

బాధ్యత నాకు ఎలా ఉన్నదో, మీ పట్లా అంతే"

వెంటనే ఏమీ అనలేక పోయారు శివయ్యమాస్టారు. చివరకు —

"తప్పు జరిగిపోయింది మీనాక్షీ ఆ క్షణంలో స్వార్థం కట్లు తెంచుకుంది. మన అమ్మాయి ఆ గొలుసుకేసి ఆశగా చూసిన చూపు, తండ్రిగా వారి ఆనందాన్ని తీర్చలేని నా అశక్తత — ఆ గొలుసును నాదిగా చేసుకోవాలన్న ఆరాటాన్ని పుట్టించాయి ఫలితంగా నేను 'దొంగ' నయి పోయాను. ఇన్నాళ్ళుగా ని భర్త ఉన్నతుడని భావిస్తూ వచ్చావు — ఇంక నన్ను నువ్వు ప్రేమగా ఎలా చూడగలవు మీనాక్షీ?" అన్నారు బొంగురుపోయిన గొంతుతో. శివయ్యగారి వీపుమీద చేయివేసి ధైర్యం చెప్పింది మీనాక్షి.

"తప్పు చెయ్యకుండా ఉండటం ఎంత గొప్పో, చేసినతప్పు తెలుసుకుని దిద్దుకోవటమూ అంతే గొప్పండీ. నాకు, మన పిల్లలకీ, మీరు అన్నీ సమకూర్చలేక పోతున్నారని బాధ పడవద్దు. నిజాయితీగా మీరు తెచ్చిపెట్టే ఒక పూట అన్నం అయినా సంతృప్తిగా తిందాము. దాన్ని మించిన ధనం లేదు నిజానికి. మీరంటే నాకు కోపమూ, చిన్నతనము లేదు. మీకు తెలుసు. తప్పు చేసిన ప్రతివాడూ ఎవరో ఒకరికి, ఎప్పుడో అప్పుడు భయపడి తీరతాడు. ఏమండీ! ఆ తప్పును కప్పిపుచ్చుకోలేక ఒక్కసారిగా బయట పడితే ఇన్నేళ్ళ గుర్తింపు, సమాజంలో గౌరవనీయమైన ఉనికీ రూపుమాసిపోయి ఆ వ్యక్తి 'నేరస్తుడు'గా మిగులుతాడు. మీరు జరిగిన తప్పు తెలుసుకున్నారు. నాకు అదే సంతోషం. రేపు ఉదయం వెళ్ళి ఆ గొలుసు ఇచ్చేసి రండి."

మళ్ళీ భయం తొంగి చూసింది శివయ్య మాస్టారి ముఖంలో. ఎన్నో ప్రశ్నలు మళ్ళీ ఉదయించాయి.

"ఎట్లా మీనాక్షి? ఏ ముఖం పెట్టుకుని వెళ్ళి ఇవ్వను? ఏమని చెప్పను? వాళ్ళు ఏమనుకుంటారు?"

నవ్వింది మీనాక్షి.

"ఆ స్థితి పట్ల మీకు భయం కలగటం సహజం. కాని మీరు చేసిన తప్పును దిద్దుకుంటున్నారు ఇప్పుడు. ఆ భయాన్ని మీ నుండీ దూరం చేసుకోవటానికే ఆ గొలుసును తిరిగి ఇచ్చెయ్యటానికి వెళుతున్నారు. భయపడకండి. సిగ్గుపడకండి. ఇది గర్వించవలసిన విషయం. మీలోని మానసిక మార్పును గుర్తిస్తే వారూ గొప్పవారు అవుతారు. లేదని మిమ్మల్ని అవమానిస్తే — ఆ అవమానాన్ని మోసిన మీలో రెట్టింపు గొప్పదనాన్ని చూస్తాను నేను."

వెన్నెముక నిటారు అయింది శివయ్య మాస్టారుకి. అనుమానాలు పటాపంచలు అయినాయి. కృతజ్ఞతా పూర్వకంగా మీనాక్షి కళ్ళల్లోకి చూసి, దగ్గరకు తీసుకున్నారు.

* * *

రంజనరావు గారి ఇంట్లో నుండీ బయటకు వచ్చారు శివయ్య మాస్టారు.

మనస్సంతా తేలికగా ఉంది. జరిగినది చెప్పి గొలుసు ఇచ్చేశారు. వాళ్ళు అవమానకరంగా ఏమీ అనలేదు. ఏదో కొత్త ఉత్సాహం తనలో ప్రవేశించినట్లు అనిపించింది ఆయనకు. ఈ నాలుగు రోజులనుండీ అపరాధ భావన, భయం తనకు చూపించిన నరకంలో నుండీ, శాశ్వతంగా విముక్తి పొంది స్వేచ్ఛా, ధైర్యాలు ప్రసాదించిన స్వర్గంలోకి అడుగు పెట్టారు.

ఈ తన భయ రాహిత్య స్థితికి కారణభూతురాలు అయిన భార్య మీనాక్షి మీద ఒక్కసారిగా ప్రేమ పొంగింది. గబగా అడుగులు పడ్డాయి ఇంటివైపు.

